# ఆదాయ పన్ను చట్టం-              భావనలు

పన్నులు - అర్థం : లాటిన్ భాషలోని' టాక్సేర్' అనే పదం నుండి పన్ను అనే పదం వచ్చింది.పన్ను అనగా అంచనా లేదా విలువ. శాసన పరంగా ప్రభుత్వం విధించిన నిర్బంధ చెల్లింపులకు ప్రజలు చెల్లించవలసిన మొత్తాన్ని పన్ను గా చెప్పవచ్చు.

పన్ను నిర్వచనం: " ప్రభుత్వ దృష్టిలో వనరుల వసూళ్లకు పన్ను అనేది ఒక మూలం. పౌరుని దృష్టిలో అది ఒక బలవంతపు చెల్లింపు. పరిపాలన యంత్రాంగం యొక్క ఉద్దేశం లో నిర్దేశించబడిన నియమావళి ప్రకారం ప్రజలు చెల్లించవలసిన మొత్తం. ఆర్థిక శాస్త్రం ప్రకారం పన్ను అనేది ప్రజా సంక్షేమం కొరకై ప్రజలు ప్రభుత్వానికి చెల్లించే మొత్తం" - ఆడంస్మిత్.

## పన్ను సూత్రాలు

పన్ను సూత్రాలు: ఆర్థిక శాస్త్ర పితామహుడు ఆడంస్మిత్ తాను రాసిన 'జాతుల సంపద ' అనే గ్రంథంలో నాలుగు పన్ను సూత్రాలను వివరించాడు. అవి

**1.** సమానత్వ సూత్రం : ప్రజలకు ఆర్థిక సామాజిక న్యాయం కల్పించడమే ఈ సూత్రం ముఖ్య ఉద్దేశం.ఈ సూత్రం ప్రకారం ప్రతి వ్యక్తి, వారికి వచ్చే ఆదాయం దామాషా ప్రకారం ప్రభుత్వానికి పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. ఎక్కువ ఆదాయం వచ్చే వ్యక్తులుఎక్కువ రేటులో,తక్కువ ఆదాయం వచ్చే వారు తక్కువ రేటులో పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

**2**. నిర్దిష్ట సూత్రం : చెల్లించవలసిన పన్ను నిర్దిష్టంగా ఉండాలి. పన్ను చెల్లించే వ్యక్తికి ఎంత పన్ను చెల్లించాల్సి ఉంటుంది అనేది ముందుగానే తెలియాలి.

**3.** అనుకూల సూత్రం: ఈ సూత్రం ప్రకారం పన్ను చెల్లింపు దారు కు, పన్ను చెల్లింపు పద్ధతి, కాలం అనుకూలంగా ఉండాలి.

**4.** ఆదా సూత్రం: పన్ను పరిపాలన వ్యవస్థ ఆదా సూత్రం పాటించి సమర్థవంతంగా పన్ను సూత్రాలను అమలు పరచాలి. పన్ను వసూలుకు అయ్యే ఖర్చులను తగ్గించాలి.

## పన్ను విధింపు లక్ష్యాలు

పన్ను విధింపు లక్ష్యాలను క్రింది విధాలుగా చెప్పవచ్చు.

1. ప్రధాన లక్ష్యాలు
2. అనుబంధ లక్ష్యాలు

<u>1. ప్రధాన లక్ష్యాలు :</u> 1. ప్రభుత్వ రాబడిని పెంచుకోవడానికి

2. సంక్షేమ రాజ్య నిర్వహణ కోసం
3. ఆర్థిక వికేంద్రీకరణ సాధించడానికి
4. సంపదను పునః పంపిణీ చేయడానికి
5. దేశంలో సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని సాధించడానికి

<u>2. అనుబంధ లక్ష్యాలు :</u> 1. ప్రజలలో పొదుపు అలవాట్లను పెంచి పెట్టుబడులను సమీకరించి కోవడానికి

2. సత్వర ఆర్థికాభివృద్ధిని సాధించుకోవడానికి
3. దేశంలో ఉద్యోగ అవకాశాలను పెంపొందించడం
4. విలాస వస్తువుల వినియోగం తగ్గించి, దిగువ మధ్యతరగతి ప్రజలకు అవసరమైన వినియోగ వస్తువుల ను పెంచడానికి
5. దేశం లోని ప్రజలకు సుఖసంతోషాలను కలిగించడం.

## పన్నులలో రకాలు

ప్రభుత్వం విధించే పన్నులు రెండు రకాలు. అవి

1. ప్రత్యక్ష పన్నులు
2. పరోక్ష పన్నులు

1. <u>ప్రత్యక్ష పన్నులు</u> : పన్ను చెల్లించే వ్యక్తి మాత్రమే పన్ను బాధ్యతను భరించి చెల్లించవలసిన పన్నులను ప్రత్యక్ష పన్నులు అంటారు. ఈ పన్నుల బాధ్యతను ఇతర వ్యక్తులకు బదిలీ చేయడానికి వీలుండదు ఉదా: ఆదాయం పన్ను .

<u>ప్రత్యక్ష పన్నుల లక్షణాలు:</u> 1. పన్ను బాధ్యత నిర్దిష్ట వ్యక్తి మీద ఉంటుంది
2. పన్ను చెల్లించే వ్యక్తియే పన్ను బాధ్యతను భరించి, చెల్లించాల్సి ఉంటుంది.
3. పన్ను బాధ్యతలను ఇతర వ్యక్తులకు బదిలీ చేయడానికి వీలుండదు
4.ప్రత్యక్ష పన్నుల పరిపాలన వసూళ్ళు మొదలైన అంశాలు కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటాయి.

2. <u>పరోక్ష పన్నులు</u> : ఈ రకం పన్నులను వ్యక్తులు లేదా సంస్థలు ముందుగా ప్రభుత్వానికి చెల్లించి నప్పటికీ, చివరిగా వినియోగదారులపై పడుతుంది. ఉదా: వస్తు సేవల పన్ను.

<u>పరోక్ష పన్నుల లక్షణాలు:</u>
1. పరోక్ష పన్నులను వస్తువులు సేవల పై విధిస్తారు.
2. పరోక్ష పన్ను వస్తువు లేదా సేవ యొక్క అమ్మకం ధర లో కలిసి ఉంటుంది.
3. పరోక్ష పన్ను కొనుగోలుదారు నుండి వసూలు చేయబడుతుంది అనగా పన్ను బాధ్యతను బదిలీ చేయడం జరుగుతుంది.
4. పరోక్ష పనులను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్వహిస్తాయి.

# వ్యవసాయ ఆదాయం

భారతదేశంలో వ్యవసాయ ఆదాయం పై ఆదాయపు పన్ను లేదు.
<u>వ్యవసాయ ఆదాయం నిర్వచనం</u> : ఆదాయం పన్ను చట్టం,1961 సెక్షన్ 2 (1A) ఏ ప్రకారం వ్యవసాయ ఆదాయం అనగా
1.భారతదేశంలో వ్యవసాయానికి ఉపయోగించే భూమి వల్ల లభించే అద్దె లేదా రాబడి
2. వ్యవసాయ భూమి నుండి లభించే ఆదాయం లేదా పంటను మార్కెట్లో అమ్మడానికి అవసరమైన ప్రక్రియ ద్వారా లభించే ఆదాయం. అంటే భూమిని సాగు చేయడం, పంటను మార్కెట్లో అమ్మడానికి వీలుగా ఉండేందుకై ఉపయోగించే ప్రక్రియల వల్ల లభించే ఆదాయం, పంటను ఎటువంటి మార్పులు లేకుండా అమ్మడం ద్వారా లభించే ఆదాయం.
3. వ్యవసాయానికి ఉపయోగించే భవనాల అద్దెకు ఇవ్వడం ద్వారా వల్ల లభించే ఆదాయం .

<u>వ్యవసాయ భూమి తో సంబంధం ఉన్నా వ్యవసాయ ఆదాయాలు కానివి:</u>
1. స్వతహాగా పెరిగినా గడ్డి, మొక్కలు, చెట్లు అమ్మడం వల్ల లభించే ఆదాయం
2. రాతి గనుల ద్వారా లభించే ఆదాయం
3. ఇటుకల తయారీ ,ఇటుకలను కాల్చడం వంటి వాటి ద్వారా వచ్చే ఆదాయం
4. సంతలు ,ఇతర మార్కెట్లను నిర్వహించడం వల్ల లభించే ఆదాయం
5. వ్యవసాయంతో సంబంధంలేని పాడిపరిశ్రమ ద్వారా లభించే ఆదాయం మొదలైనవి

<u>పాక్షిక వ్యవసాయ ఆదాయాలు:</u>
కొన్ని సందర్భాలలో ఆదాయం పూర్తిగా వ్యవసాయకం గాను లేదా పూర్తిగా పారిశ్రామికంగా ఉండదు.
వ్యవసాయ ఆదాయం మీద పన్ను లేదు కాబట్టి ఈ రెండు ఆదాయాలను వేరు చేయాల్సిన అవసరం ఉంది. ఆదాయం పన్ను నిబంధనలు , 1962 లోని 7,8 నిబంధనల ప్రకారం వీటిని నిర్ణయిస్తారు.
1. తేయాకు పెంపకం- తయారు చేయడం ద్వారా వచ్చిన ఆదాయం లో 60 శాతం వ్యవసాయ ఆదాయం, 40 శాతం వ్యవసాయేతర ఆదాయం
2. రబ్బరు పెంపకం- తయారు చేయడం ద్వారా వచ్చిన ఆదాయం లో 65 శాతం వ్యవసా
య ఆదాయం, 35 శాతం వ్యవసాయేతర ఆదాయం

3.  పెంచిన కాఫీ అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం లో 75 శాతం వ్యవసాయ ఆదాయం, 25 శాతం వ్యవసాయేతర ఆదాయం.

<u>వ్యవసాయేతర ఆదాయానికి వ్యవసాయ ఆదాయం కలపడం:</u>
ఇతర వ్యవసాయ ఆదాయం ఉన్నట్లయితే ఈ ఆదాయాన్ని వ్యవసాయ ఆదాయంతో కలపాలి. వ్యవసాయ ఆదాయం పై పన్ను లేదు. కేవలం పన్ను రేటు నిర్ణయించడానికి మాత్రమే వ్యవసాయ ఆదాయం కలుపుతారు. ఆదాయం కలపడాన్ని ఈ క్రింది సందర్భాలలో చేస్తారు
1. విడి వ్యక్తి , హిందూ అవిభక్త కుటుంబం,  నమోదుకాని భాగస్వామ్య  సంస్థలకు వర్తిస్తుంది. కంపెనీ,  నమోదైన భాగస్వామ్య సంస్థ , సహకార సంఘాలకు  ఇది వర్తించదు.
2.  అసెస్సీ  నికర వ్యవసాయ ఆదాయం ₹ 5000  కన్నా ఎక్కువగా ఉండాలి
3. ఆదాయం ₹ 2,50,000  కన్నా ఎక్కువ ఉండాలి.

## నివాస ప్రతిపత్తి

ఆదాయం పన్ను చట్టం, 1961 సెక్షన్ 5 ప్రకారం  అసెసీ యొక్క పన్ను బాధ్యత అతని నివాస ప్రతిపత్తి మీద ఆధారపడి ఉంటుంది . ఆదాయాన్ని నిర్ణయించడానికి ముందే గత సంవత్సరంలో అసెసీ యొక్క నివాస ప్రతిపత్తిని నిర్ణయించాలి.
నివాస ప్రతిపత్తిని నిర్ణయించడంలో ప్రాథమిక నిబంధనలు:

1. గత సంవత్సరానికి కి సంబంధించిన మొత్తం ఆదాయం నిర్ణయించే ముందు అసెసీ యొక్క నివాస ప్రతిపత్తిని నిర్ణయించాలి. ప్రతి సంవత్సరం అసెసీ యొక్క నివాస ప్రతిపత్తి మారుతూ ఉంటుంది.
2. ఆదాయం పన్ను చట్టంలోని సెక్షన్ 6 ప్రకారం నివాస ప్రతిపత్తిని లెక్కించాల్సి ఉంటుంది సెక్షన్లో విధించిన షరతులను తృప్తి పరిచిన వ్యక్తి  నివాసి అవుతాడు.
3. నివాస ప్రతిపత్తిని నిర్ణయించడానికి అసెసీలను క్రింది రకాలుగా విభజించారు

a. విడి వ్యక్తులు
b. హిందూ అవిభక్త కుటుంబం
c. కంపెనీ
d. సంస్థ లేదా ఏ ఇతర వ్యక్తులైనా.

విడి వ్యక్తి నివాస ప్రతిపత్తి నిర్ణయం**:**
ఆదాయం పన్ను చట్టం, 1961 సెక్షన్ 6 ప్రకారం నివాస ప్రతిపత్తిని నిర్ణయించడానికి రెండు రకాల షరతులను విధించడం జరిగింది. అవి A. ప్రాథమిక షరతులు
B. అదనపు షరతులు

A. <u>ప్రాథమిక షరతులు</u> : సెక్షన్ 6 (1)
1. భారతదేశంలో సంబంధిత గత సంవత్సరంలో 182 రోజులు లేదా అంతకన్నా ఎక్కువ రోజులు ఉండాలి. లేదా
2. భారతదేశంలో సంబంధిత గత సంవత్సరానికి ముందు ఉండే నాలుగు గత సంవత్సర కాలంలో 365 రోజులు మరియు సంబంధిత గత సంవత్సరం లో 60 లేదా అంతకన్నా ఎక్కువ రోజులు ఉండాలి.

B. <u>అదనపు షరతులు:</u> సెక్షన్ 6(6 )

1. సంబంధిత గత సంవత్సరానికి ముందు ఉండే పది సంవత్సరాల కాలంలో రెండు సంవత్సరాలకు తగ్గకుండా భారతదేశంలో  నివాసిగా  ఉండాలి.
2. సంబంధిత గత సంవత్సరానికి ముందు ఉండే ఏడు సంవత్సరాల కాలంలో 730 రోజులకు తగ్గకుండా భారతదేశంలో ఉండాలి.

<u>నివాస ప్రతిపత్తి</u>

1. <u>నివాసి మరియు సాధారణ నివాసి</u>:  ప్రాథమిక షరతుల లో ఏ ఒక్కదాన్ని తృప్తి పరిచిన వ్యక్తి అయినా నివాసి అవుతాడు. అదనపు షరతులు రెండిటినీ  కూడా సంతృప్తి పరిస్తే నివాసి మరియు సాధారణ నివాసి అవుతాడు.

2. <u>సాధారణ నివాసి కాదు:</u> ప్రాథమిక షరతులలో ఏ ఒక్కదాన్ని తృప్తి పరిచినా ఆ వ్యక్తి నివాసి అవుతాడు. అయితే రెండు అదనపు షరతుల లో ఏ ఒక్కటి తృప్తిపరచక పోయినా సాధారణ నివాసి కాదు.
3. <u>నివాసి కాదు:</u> ప్రాథమిక షరతుల లో ఏ ఒక్కదాన్ని తృప్తి పరచ లేకపోయినా అతను నివాసి కాదు.

## పన్ను నుంచి మినహాయింపు ఇచ్చే ఆదాయాలు (సెక్షన్ 10):

అసెసీ కి లభించే అన్ని ఆదాయాల మీద పన్ను విధించడం జరగదు. కొన్ని ఆదాయాలను పన్ను నుండి మినహాయింపు ఇవ్వడం జరుగుతుంది. సెక్షన్ 10 లో దాదాపుగా 90 ఆదాయాలు పన్ను నుండి మినహాయించబడ్డాయి. వాటిలో ముఖ్యమైనవి

1. వ్యవసాయ ఆదాయం
2. హిందూ అవిభక్త కుటుంబం నుండి దాని యొక్క సభ్యులు స్వీకరించే ఆదాయం
3. భాగస్వామ్య సంస్థ ఆదాయం నుండి భాగస్తుడు స్వీకరించే వాటా ఆదాయం
4. విద్యకు అయ్యే ఖర్చును భరించడానికి ఇచ్చే స్కాలర్షిప్పులు
5. పార్లమెంట్ సభ్యులు శాసన సభ్యులకు ఇచ్చే అలవెన్సులు
6. ప్రభుత్వాలు లేదా ఇతర సంస్థల చే, కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఇవ్వబడ్డ అవార్డులు
7. స్థానిక సంస్థల ఆదాయం
8. గుర్తించబడిన క్రీడా సంస్థల ఆదాయం
9. ప్రజా ధర్మ సంస్థగా ఏర్పడిన సంస్థల ఆదాయం
10. స్వేచ్ఛా వాణిజ్య మండలి(SEZ )లో స్థాపించబడిన పారిశ్రామిక సంస్థల ఆదాయం.
11. నాన్ రెసిడెంట్ కు చెల్లించే వడ్డీ
12. నాన్ రెసిడెంట్ విదేశీ ఖాతా మీద చెల్లించే వడ్డీ
13. భారతీయ పౌరుడు కానీ విడి వ్యక్తికి ఇచ్చే కొన్ని మినహాయింపులు
    a. విదేశీ సంస్థ యొక్క ఉద్యోగి జీతం
    b. విదేశీనౌకలో ఉద్యోగిగా ఉన్న నాన్ రెసిడెంట్ జీతం
    c. భారతదేశంలో శిక్షణ పొందుతున్న నాన్ రెసిడెంట్ఆదాయం
    d. విదేశీ రాయబారులు, ప్రతినిధులు మొదలైన వారు స్వీకరించే ప్రతిఫలం

14. ప్రభుత్వ సంస్థల బాండ్ల మీద చెల్లించిన వడ్డీ
15. కేంద్ర ప్రభుత్వ రక్షణ సిబ్బంది వారసులు స్వీకరించే కుటుంబ పెన్షన్
16. న్యాయశాస్త్రం, వైద్యశాస్త్ర వంటి వృత్తులను నియంత్రించడానికి పర్యవేక్షించడానికి భారతదేశంలో నెలకొల్పబడిన సంఘాల యొక్క ఆదాయం సంస్థల ఆదాయం
17. పార్లమెంట్ సభ్యులు శాసన సభ్యులకు ఇచ్చే అలవెన్సులు

************************************************